నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

సోమవారం 30 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 30, 2023

NALGONDA

పేజీలు : 12
PAGES

# సీఎం సభలు గ్రాండ్ సక్సెస్



**కోదాడ, తుంగతుర్తిలో బీఆర్ఎస్ సభలకు విశేష స్పందన**

**స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు**

**బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం**

సూర్యాపేట జిల్లాలో సీఎం కేసీఆర్ బహిరంగ సభలు విజయవంతంగా జరిగాయి. కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో సభలకు పల్లెలు, పట్టణాలు, మారుమూల తండాల నుంచి జనం పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సభలో సమైక్య పాలన పరిస్థితులు, స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. దశాబ్దాలుగా ఏమీ చేయని కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థులు బొల్లం మల్లయ్యయాదవ్, గాదరి కిశోర్‌కుమార్ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరడంతో సభికుల నుంచి మంచి స్పందన వచ్చింది. చప్పట్లు, ఈలలు, కేరింతలతో సభా ప్రాంగణం మార్మోగింది. కళాకారుల ఆటపాటలు ఉత్సాహం నింపాయి.

*– కోదాడ/తిరుమలగిరి, అక్టోబర్ 29*



తుంగతుర్తిలో సమర శంఖారావం సభకు పెద్ద ఎత్తున హాజరైన జనం



తుంగతుర్తి సమర శంఖారావం సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

చిత్రమాలిక 4,5లో..

# తుంగతుర్తిని చూస్తుంటే ఎనలేని తుర్తి

## పట్టుదల గల ఎమ్మెల్యే గాదరి కిశోర్



**తుంగతుర్తి నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా తీర్చిదిద్దుతుండు**

**కిశోర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించండి...**

**నియోజకవర్గ దళితులందరికీ దళితబంధు**

**తుంగతుర్తి సమరశంఖారావం సభలో సీఎం కేసీఆర్**

**కాంగ్రెస్ రక్తం పారిస్తే.. బీఆర్ఎస్ సాగునీరు పారించింది : ఎమ్మెల్యే గాదరి కిశోర్**

‘ఉద్యమ సమయంలో తుంగతుర్తి గుండా నేను ఏ ఊరికి పోయినా ఏ చెరువులో కూడా చారెడు నీరు కనపడేది కాదు. ఇయ్యాల నేను హెలికాప్టర్‌లో వస్తా ఉంటే మంత్రి జగదీశ్‌రెడ్డి గారు.. నా పక్కనే కూసొని ఒక్కో ఊరి పేరు, చెరువు పేర్లు చెప్తూ వచ్చారు. ఏ చెరువు చూసినా ఒక్క వాన పడితే మత్తటి దూకేంత బ్రహ్మాండంగా ఉన్నాయి. గతానికి ఇప్పటికి తుంగతుర్తిని చూస్తుంటే ఒక తుర్తి కలుగుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకొని గోదావరి జలాలు పట్టుపట్టి తెచ్చుకోగలిగినం కాబట్టి ఇక్కడ 1.30లక్షల ఎకరాల వరకు నీళ్లొస్తున్నయ్. తుంగతుర్తి జనాల ముఖాలు తెల్లబడ్డాయ్. గతంలో ఉన్న బాధ, దుఃఖం ఇప్పుడు కనపడ్త లేదు. దీనంతటికీ మీ పట్టుదల కలిగిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌దే’నని తుంగతుర్తి సమర శంఖారావం సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)*

# బీసీ బిడ్డ మల్లయ్యను గెలిపించండి

## ఎన్ని నిధులైనా ఇస్తా.. ఏది కావాలన్నా చేస్తా..



**కాంగ్రెస్ మాయమాటలు నమ్మితే గోస పడతాం**

**జనాల స్పందన చూస్తే బొల్లం మల్లయ్య విజయం ఖాయమైంది**

**రూ.10కోట్లతో బీసీ భవన్ నిర్మించుకుందాం**

**కోదాడ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్**

**మరోసారి ఆశీర్వదించండి.. కోదాడను నందనవనం చేస్తా : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

‘హెలికాప్టర్‌లో నుంచి చూస్తే సభలో ఎంత మంది ఉన్నారో అంతకు మించిన జనం బయట కనిపిస్తున్నారు. మల్లయ్యపై ఎంత అభిమానం ఉంటే ఈ స్థాయిలో జనం వస్తారు. మీ స్పందనను చూస్తుంటే 50 వేల మెజారిటీతో గెలువడం ఖాయమనిపిస్తున్నది. బీసీ బిడ్డ మల్లయ్యను మరోసారి గెలిపిస్తే, ఆయన అడిగినట్లు కోదాడలో రూ.10 కోట్లతో బీసీ భవన్ నిర్మాణం చేసుకుందాం. ఇంకా ఏది కావాలన్నా, ఎన్ని నిధులైనా ఇచ్చే బాధ్యత నాది.. ఖమ్మం నుంచి నల్లగొండకు కృష్ణా గోదావరి జలాల అనుసంధానంపై ఆలోచన చేస్తున్నాం’ అని కోదాడలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

– సూర్యాపేట, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) / కోదాడ